జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో **విలేకరులుగా** పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 8-11-2025 

# సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- టీబీ, డ్రగ్స్ రహిత కరీంనగర్‌గా తీర్చిదిద్దాలి
-మేధావులు విద్యావంతులు సమాజానికి జ్ఞానాన్ని పంచాలి
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





కరీంనగర్ బ్యూరో, నవంబర్ 7 (ప్రజాజ్యోతి)ః
కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. కరీంనగర్ ను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటన పర్యటనలో భాగంగా గవర్నర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన రెండవ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

7 లో..



# తాత్కాలిక మరమ్మత్తులతోనే సరి

- శాశ్వత మార్గం చూపేది ఎన్నడు
- రాజకీయ ముఖచిత్రాన్ని శాసిస్తున్న ప్రధాన రోడ్డు
- స్థానిక నాయకులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు
- నరక ప్రయాణం చేస్తున్నామంటున్నా వాహనదారులు

4 లో..

రామడుగు,నవంబర్ 7 (ప్రజా జ్యోతి) ః
రామడుగు మోతే కాలువపై నిర్మించిన వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మించకపోవడంతో వాహనదారులు నరక ప్రయాణం చేస్తున్నామని అధికారులపై,ప్రజా ప్రతినిధులపై దుమ్మెత్తి పోస్తున్నారు.వంతెన ప్రారంభించి ఇన్ని నెలలు గడుస్తున్న స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదని వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడి రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడడంతో వంతెన దాటడానికి నానా తంటాలు పడుతున్నామని రోడ్డు నిర్మించడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని అధికారులపై స్థానికులు,వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు

- సిద్ధమవుతున్న 64 లక్షల చీరలు-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తిని పరిశీలించిన 32 జిల్లా సమాఖ్యల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు
- ఐడీఓసీలో సమావేశం



9 లో..

## మట్టి రోడ్డు వేయండని ఈ ఓ కి రైతుల విన్నపం

**15 మంది రైతులకు దారి**



**ముస్తాబాద్: నవంబర్ 7( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ గ్రామ రైతులు శుక్రవారం స్థానిక ఈవోను కలిసి మట్టి రోడ్డు వేయాలని విన్నపం చేశారు ముస్తాబాద్ లో గల హనుమాన్ రోడ్డు దుబ్బాక వెంకయ్య పొలం నుండి వడ్లకొండ శ్రీనివాస్ గుడ్డం వరకు పాత రోడ్డు ఉన్నది దానిపై మట్టి రోడ్డు వేసి వేయగలరని కోరారు సుమారుగా 15 మంది రైతులకు ఆ దారి ఉపయోగపడుతుందని తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి సీలింగ్ ఫ్యాన్ బహుకరణ

**ఎలిగేడు, నవంబర్ 07(ప్రజా జ్యోతి):** మండలంలోని సర్వాపూర్ గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ సౌజన్యంతో ప్రోపరేటర్ కేశెట్టి రాఘవేంద్ర సర్వాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు పల్లెర్ల వెంకటయ్య గౌడ్ కు సీలింగ్ ఫ్యాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వాపూర్ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ,స్వామి ,రవీంద్ర గౌడ్,గౌడ సంఘం కులస్తులు, ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి సతీష్ బాబు ,తదితరులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతి ప్రధానం

**చొప్పదండి,నవంబర్7(ప్రజా జ్యోతి):** చొప్పదండి జెడ్పిహెచ్ఎస్(బాలురు) లో ఎంఈఓ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. టి.సాట్ నెట్వర్క్, తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ మండల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఉపన్యాస పోటీలలో డి.శ్రీ రుతిక్, కే.హాసిని, సిహెచ్ స్నేహ, వ్యాసరచనలో ఖైరున్నీసa, పి. కార్తీక శ్రీ, డి మేఘనశ్రీ, క్విజ్ లో సిహెచ్ శ్రీహర్షిత్ కుమార్, జి రామ్ చరణ్, శ్రీ రూప విజేతలుగా నిలిచారు. వీరికి నిర్వాహకులు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ర్యాగింగ్ నేరపూరిత చర్య

**- వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్**

**- పాలిటెక్నిక్ కళాశాలలో 'యాంటీ ర్యాగింగ్ ' పై అవేర్నెస్**

**వేములవాడ, నవంబర్ 07, (ప్రజాజ్యోతి):** వేములవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం యాంటీ ర్యాగింగ్ పై ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ వీరప్రసాద్ విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, విద్యార్థి జీవితంపై దాని ప్రభావం, సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధానంపై వివరించారు. ర్యాగింగ్ నేరపూరిత చర్య అని, ర్యాగింగ్ కు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# రా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష

**-సీఎంఆర్ డెలివరీ, బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలి-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 07 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ ఆదేశించారు. సీఎంఆర్ సరఫరా, ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని రా రైస్ మిల్లులవారిగా కేటాయించిన ధాన్యం, ఎఫ్సీఐకి ఇచ్చిన బియ్యం వివరాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీటీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాకలో సిసి రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులకు భూమి పూజ

**మంథని, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** మంథని మండలం పుట్టపాక గ్రామం లోని ఎస్ సి కాలనీలో రూ.5లక్షలతో చేపట్టిన సి సి రోడ్డు, డ్రైనేజ నిర్మాణ పనులకు శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి ఎస్సి సబ్ ప్లాన్ నిధులు రూ.2కోట్లు మంజూరయ్యాయని,మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ప్రారంభించామన్నారు. ఇట్టి నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజ లాంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని ,రాబోయే రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతు%శీ%దని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మంథని రాకేశ్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్, మాజీ సర్పంచులు అయిలి శ్రీనివాస్, కల్వల రాజేశం, నాయకులు సవాయి గణేష్, చాట్లపల్లి మధు, కన్నూరి రాజబాపు, ఎండి హుస్సేన్ భీ, శీలం ప్రభాకర్, కన్నూరి సుదర్శన్, కన్నూరి పోచయ్య, కన్నూరి రాజయ్య, కన్నూరి తిరుపతి, ఇల్లుటం వెంకటేష్, రోడ్డ నరేష్, మంథని శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తేమశాతం చూడకుండా కొనుగోలు చేయాలి

**- టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి**



ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.రైతులు వడ్ల కొనుగోలు సెంటర్లలో ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయింది. ఒక దిక్కు వర్షాలు పడి రైతన్నలు నష్టపోతుంటే ప్రభుత్వం కొనుగోలు సెంటర్లలో వడ్లను కొనడం లేదు. రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంట నష్టపోవడం జరుగుతుంది. కాబట్టి తొందర తొందరగా తేమశాతం చూడకుండా కాంటాలు చేసి వడ్లను కొనుగోలు చేయాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ ఏ ఎం సి చైర్మన్ యాది మల్లేశం, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చెవులమల్లేశం,ముస్తాబాద్మండలయూత్అధ్యక్షులుశీలంస్వామి, నాయకులుతాళ్ల రాజు గూడూరి భరత్,పడిగే ఆంజనేయులు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల సాధన కోసం కృషి

**ఐక్య ఉద్యమాలతో బీసీ రిజర్వేషన్ల సాధన**

**ముస్తాబాద్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి ):** బీసీ కుల సంఘాల అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాలసిన రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేయడం జరుగుతుందని ముస్తాబాద్ లో జరిగిన బిసి జేఏసీ సమావేశంలో వివిధ కుల సంఘాలకు సంబంధించిన నాయకులతో సుదీర్ఘంగా చర్చలు జరిపి 16-11-2025 ఆదివారం రోజున ముస్తాబాద్ మండల జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో సమిష్టిగా అందరు కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసారు మండలం లో గ్రామంలో ఉన్న కుల సంఘాల నాయకులు బీసీ రాజకీయ పార్టీ ల నాయకులు మేధావులు అందరు 16-11-2025 ఆదివారం జరిగే కార్యమము విజయవంతం చేయగలరని కోరారు.



# భవిత కేంద్రాన్ని సందర్శించిన డైట్ చాత్రోపాధ్యాయులు

**తిమ్మాపూర్ నవంబర్ 7 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో గల భవిత కేంద్రాన్ని ప్రిన్సిపాల్,డైట్, ఎల్ఎండి కాలనీ ఉత్తర్వుల మేరకు 32 మంది డి.ఎల్.ఎడ్ మొదటి సంవత్సరం చాత్రోపాధ్యాయులకేంద్రాన్నిసందర్శించారు.మొదటవందేమాతర ం గీతాన్ని ఆలపించి అనంతరం భవిత కేంద్రంలోని విద్యార్థుల ను ఎలా బోధిస్తున్నారు, బోధనోపకరణాలు ఎలా ఉన్నాయి ,పిల్లల స్థితిగతుల్ని స్వయంగా పరిశీలించి వారు నోట్ చేసుకున్నారు ,అనంతరం ఐఆర్పిలు రాపర్తి గణేష్ వారికి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కు భవిత కేంద్రం అందిస్తున్న బోధన విధానాలు రకాలు ,వాటి లక్షణాలు , రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అందిస్తున్న సౌకర్యాల గురించి వివరంగా వివరించారు అనంతరము అన్ని వివరాలు నోట్ చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఆర్పిలు రాపర్తి గణేష్ ,పద్మ విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# కాంగ్రెస్ ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

**-జూబ్లీ హిల్స్ ఓటర్లకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు**

**తిమ్మాపూర్ నవంబర్ 7( ప్రజా జ్యోతి ):** ఈనెల 11వ తేదీన జరుగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజకవర్గ ఓటర్లకు పిలుపు నిచ్చారు. శు క్రవారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలోగల 61,62వ డివిజన్లలో ఆయన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతోపాటు పార్టీ ముస్లిం నేతలు, మానకొండూర్ మండల నాయకులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయనపేర్కొన్నారు.అందులోభాగంగా ముస్లిం సామాజికవర్గానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ కు మంత్రిపదవి కట్టబెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అనాదిగా ముస్లింల పక్షాన ఉంటున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ ఈ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, బి.మహేందర్, సహదేవ్, చిరంజీవి, కనకం కుమార్, రమేశ్, అంకూస్,తాళ్లపల్లి నరేష్ గౌడ్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్, మీస సత్యనారాయణ, బోళ్ల మురళీధర్, గుజ్జ రవిందర్,వేగోళం శ్రీనివాస్ గౌడ్, దుద్దెల కుమారస్వామి, తాళ్ల కుమార్, సంగు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం ను కలిసిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్

**కరీంనగర్ టౌన్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి):** ఇటీవల కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ నేడు జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కర్ర రాజశేఖర్ బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా , వినియోగదారులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి పూర్తిగా ప్రభుత్వం పక్షాన సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.



# రాష్ట్రస్థాయి ఎస్. జి.ఎఫ్ ఈత పోటీలకు పారమిత విద్యార్థులు



**కరీంనగర్ టౌన్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి):** ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖని లో జరిగిన జిల్లా స్థాయి ఎస్ . జీ.ఎఫ్ ఈత పోటీల్లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.అండర్-17 జూనియర్ ఎంపిక పోటీలలో స్థానిక పారమిత వరల్డ్ స్కూల్ లోని 9వ తరగతి విద్యార్థులు అభ్యుదయ రాజ్ శ్రీ విహాస్ , అనయ రావు, చైతన్య, అండర్ 14 విభాగంలో లాస్య , 8వ తరగతి,సౌమిత్ ,6వ తరగతి పాల్గొని అత్యధిక ప్రతిభ కనబర్చి ఈ నెలలో సెంటినరీ కాలని లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ తెలిపారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్స్ ,ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్ , పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, కోచ్ తోట శ్రీధర్ ,వ్యాయామ ఉపాధ్యాయుడు, జెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతో బీసీ రిజర్వేషన్ల సాధన చెయ్యాలి

**బి జేఏసీ సమావేశం విజయవంతం చేయాలి**



**ప్రజా జ్యోతి 7ముస్తాబాద్:** బీసీ కుల సంఘాల అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాలసిన రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేయాలని తెలిపారు, ముస్తాబాద్ లో జరిగిన బిసి జేఏసీ సమావేశంలో వివిధ కుల సంఘాలకు సంబంధించిన నాయకులతో సుదీర్ఘంగా చర్చలు జరిపి 16 తేదీ ఆదివారం ముస్తాబాద్ మండల జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో సమిష్టిగా అందరు కలిసి ఏకగ్రీవ తీర్మానం చేస్తారని తెలిపారు, మండలం లో గ్రామంలో ఉన్న కుల సంఘాల నాయకులు బీసీ రాజకీయ పార్టీ ల నాయకులు మేధావులు అందరు ఆదివారం జరిగే కార్యమము విజయవంతం చేయగలరు జేఏసీ నాయకులు తెలిపారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాసరచన పోటీలు

**మండల స్థాయిలో క్విజ్ పోటీలు**

**ముస్తాబాద్: నవంబర్ 7( ప్రజా జ్యోతి ):** టీ సాట్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయిలో ముస్తాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాసరచన ఉపన్యాస మరియు క్విజ్ పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో ఉపన్యాస పోటీలో పి భవాని జెడ్పిహెచ్ఎస్ చికోడు వ్యాసరచన పోటీలో పి రచన జడ్పిహెచ్ఎస్ ముస్తాబాద్ క్విజ్ పోటీలో హర్షవర్ధని బంధనకల్ ప్రణవి నామాపూర్ స్నేహిత ఆవును శృతిదీపిక ముస్తాబాద్ ఎం ప్రణవి నామాపూర్ విజయము సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయబడినారు ఈ పోటీల నిర్వహణకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం తరపున శ్రీ శనిగరం సుధాకర్ నిమ్మరాజిరెడ్డి బందెల రాజ్ కుమార్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీ వెంకట గోపాల చారి గణేష్ వేణుమాధవ్ బొప్ప సుధాకర్ ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ నిర్వహించారు.



# టీ షార్ట్ నెట్ వర్క్ మండల వ్యాసరచన పోటీలు



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 7(ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో టీ షర్ట్ నెట్వర్క్ మరియు తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ వారి సౌజన్యంతో శుక్రవారం రోజు జెడ్పిహెచ్ఎస్ ఎల్లారెడ్డిపేటలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్ అవర్ డైలీ లైఫ్ పై వ్యాచారచన పోటీలను మండల స్థాయిలో నిర్వహించారు వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు జెడ్ పి ఎస్ హెచ్ రాచర్ల గొల్లపల్లి 9వ తరగతికి చెందిన విద్యార్థిని లేగల త్రిపురను సర్టిఫికెట్ తో అభినందిస్తున్నఎల్లారెడ్డిపేటప్రధానోపాధ్యాయులుశ్రీమనోహరాచార్యులుజ డ్.పి.హెచ్.ఎస్ గొల్లపల్లి ప్రధానోపాధ్యాయులు మురళీధర్ అల్మాస్పూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి గౌడ్ పాల్గొన్నారు.

# తాత్కాలిక మరమ్మత్తుల తోనే సరి

- శాశ్వత మార్గం చూపేది ఎన్నడు - రాజకీయ ముఖచిత్రాన్ని శాసిస్తున్న ప్రధాన రోడ్డు
- స్థానిక నాయకులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు
- నరక ప్రయాణం చేస్తున్నామంటున్నా వాహనదారులు





**రామడుగు,నవంబర్ 7 (ప్రజా జ్యోతి) :** రామడుగు మోతే కాలువపై నిర్మించిన వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మించకపోవడంతో వాహనదారులు నరక ప్రయాణం చేస్తున్నామని అధికారులపై,ప్రజా ప్రతినిధులపై దుమ్మెత్తి పోస్తున్నారు.వంతెన ప్రారంభించి ఇన్ని నెలలు గడుస్తున్న స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదని వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడి రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడడంతో వంతెన దాటడానికి నానా తంటాలు పడుతున్నామని రోడ్డు నిర్మించడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని అధికారులపై స్థానికులు,వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**- అసలు కథ ఇది:**నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 7 కోట్ల 90 లక్షల వ్యయంతో భారీ వంతెన నిర్మించి వాహనదారుల కష్టాలు తీరుస్తామని ముందడుగు వేసిన నాటి ప్రజా ప్రతినిధులు వంతెన నిర్మాణంకు భూ సేకరణ చేపట్టి నిర్మాణం ప్రారంభించి పూర్తి చేశారు. కానీ నిర్మాణంలో భూములు కోల్పోయిన పలువురి రైతులకు పరిహారం అందకపోవడంతో వంతెన ప్రారంభోత్సవం నిలిపివేశారు. పరిహారం అందించాలని అప్పట్లో పలువురు రైతులు ఫ్లెక్సీలు పెట్టి మరి నిరసన వ్యక్తం చేసిన పరిహారం అందకపోవడంతో వంతెన రోడ్డు మార్గ పనులు నిలిచిపోయాయి. నాటి నుండి వర్షాకాలం వచ్చిందంటే ఇట్టి మోతే కాలువ ఉప్పొంగి పాత వంతెన మీద నుండి వరద ప్రవాహం ఎక్కువ కావడంతో ప్రతి వర్షాకాలానికి రోడ్డు మార్గం అధికారులు నిలిపివేయడంతో వాహనదారుల కష్టాలు అంతా ఇంతా కాదు. ఏకంగా కరీంనగర్ వెళ్లి చిన్న చిన్న పనులు చేసుకునే రోజువారి కూలీలు రామడుగు దాటి వెళ్లాలంటే ఏకంగా చొప్పదండి మీదుగా వెళుతూ నానా తంటాలు పడ్డారు.ఈ వంతెన ప్రారంభించాలని నాడు బిజెపి,కాంగ్రెస్ నాయకులు వంతెన ముందు నిరసన కార్యక్రమాలు తెలిపిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూ పరిహారం బాధితులతో మాట్లాడి వంతెన ప్రారంభించారు. వాహనదారుల కష్టాలు తీరాయని అందరూ హర్షం వ్యక్తం చేశారు.వర్షాకాలం ప్రారంభమైన నుండి వంతెనకు ఇరువైపుల పోసిన మట్టి కాస్త కొట్టుకపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పాటు లను దాటడానికి వాహనదారుల కష్టాలు అంతా ఇంతా కాదు. వంతెన అప్రోచ్ రోడ్డు నిర్మించాలని వాహనదారులు మొరపెట్టుకున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు తాత్కాలిక మరమ్మత్తులు చేస్తున్నారే తప్ప అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం పలు కారణాలకు దారితీస్తుంది. అంతేకాకుండా వంతెన నిర్మాణంలో భూములు కోల్పోయిన పలువురి రైతులకు నేటికీ పరిహారం అందకపోవడం చాలా బాధాకరమైన విషయం.

**- రాజకీయ ముఖచిత్రాన్ని శాసిస్తున్న రోడ్డు:**గత కొద్ది రోజుల క్రితం ఓ టీవీ ఛానల్ నిర్వహించిన మన ఊరు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,యువకులు రామడుగులు ఉన్న సమస్యలను తెలుపమని ప్రశ్నించగా వందలో 70 శాతం మంది మోతే కాల్వ పై ఉన్న వంతెన అప్రోచ్ రోడ్డు పెద్ద సమస్యగా మారిందని తెలపడం ఆశ్చర్యం.దీనికి తోడు అధికారులు జీవోలో స్థల సేకరణ అంశం చేర్చకపోవడంతో ఇప్పుడు ప్రజాప్రతినిధులకు పెద్ద తలనొప్పిగా మారింది.అప్రోచ్ రోడ్డు మరమ్మత్తులు చేసినప్పుడల్లా బాధితులు ఎదురు తిరిగి తమ నష్టపరిహారం ఇప్పించమని పలుమార్లు నిరసన వ్యక్తం చేశారు. ఇంతటి సమస్య ఉన్న అప్రోచ్ రోడ్డు వ్యవహారం ఇక్కడి రాజకీయ ముఖచిత్రాన్ని శాసిస్తుందంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.మరి ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు భూ బాధితులకు నష్టపరిహారం ఇప్పించి రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తిచేసి వాహనదారుల కష్టాలు తీర్చాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.




# లక్ష్మీపూర్ లో వందేమాతరం గీత ఆలాపన



**తిమ్మాపూర్ నవంబర్ 7 ( ప్రజాజ్యోతి ):** భారత స్వాతంత్ర ఉద్యమంలో ఉద్యమకారులకు స్ఫూర్తి రగిలించిన గీతం వందేమాతరం గేయం బంకించంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మానకొండూరు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా రాపాక రాజేశ్వర్ మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమానికి ఊదం ఇచ్చి బ్రిటిష్ మోకరులను తరిమికొట్టేలా చేసిన గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాపాక ప్రవీణ్, ఎర్ర మల్లయ్య, ఎడ్ల సతీష్, ఈర్ల దిలీప్, రాపాక మధుకర్, భూమల, రాయమల్లు, ఎడ్ల శ్రీనివాస్, రాపాక సంపత్, పెద్ది శ్రీనివాస్, తిరుపతి, అనిల్, సతీష్ పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో "వందేమాతర గేయం'పాల్గొన్నారు

**సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్**




**ఎల్లారెడ్డిపేట నవంబర్ 7 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మన భారత జాతీయ గేయం "వందేమాతరం "రచయిత శ్రీ బంకించంద్ర చటర్జీ రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో వందేమాతర గేయాన్ని ఆలపించారు .ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రాహుల్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ బయో రీసెర్చ్ సెంటర్లు ప్రారంభం



**జమ్మికుంట, నవంబర్07 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట గ్రామ నవనిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ వారి నేతృత్వంలో జమ్మికుంట, సైదాపూర్ క్లస్టర్స్ లో పలు గ్రామాలను ప్రకృతి వ్యవసాయ ప్రకృతి వ్యవసాయ బయో రీసెర్చ్ సెంటర్లు ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి నెల్సన్ రాయల్, కండె నరేందర్ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టుని వీక్షించారు..అనంతరం.. రైతులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటుచేసి రైతులందరూ తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి చేపట్టే విధంగా ముందుండాలని రసాయన ఎరువుల నుండి భూమిని కాపాడాలని సూచించారు. రైతన్నల ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ముందుండాలని సహజ సిద్ధంగా దొరికే వనరులచే కషాయాలు తయారు చేసుకుని రసాయనరులని పూర్తిస్థాయిలో వాడాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరావు, కె.వి.కె శాస్త్రవేత్త విజయ్, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక వందేమాతరం

**- మొల్మూరి శ్రీనివాస్**

**రామగిరి,నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :**త్యాగానికి ప్రతీక వందేమాతరమని సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ కో-ఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్ అన్నారు. సెంటినరీ కాలనీలోని తెలంగాణ చౌరస్తాలోశుక్రవారం వందేమాతరంగీతం అస్తిత్వంలోకి వచ్చి 150 ఏళ్ళు పూర్తైన సందర్భంగా దేశభక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థులు ఏకస్వరంతో వందేమాతరం గీతాన్ని ఆలపించి దేశభక్తిని వ్యక్తం చేశారు. రామగిరి ఏఎస్ఐ స్వామి భద్రతను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మొల్మూరి శ్రీనివాస్ మాట్లాడుతూ వందేమాతరం అంటే భారతమాతకు వందనం అని, యువత దేశభవిష్యత్తు నిర్మాణంలో బాధ్యతగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య యాదవ్, అబ్బు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రుద్రవరం - అనుపురం ప్రజలకుబస్సుల కొరత

**- అరకొర ఆర్డినరీ బస్సులతో ప్రయాణికుల తిప్పలు - ఆర్డినరీలు బస్సులు రావు...ఎక్స్ప్రెస్ లు ఆగవు**

**-గంటలతరబడి బస్సుల కొరకు ప్రజల కాలయాపన -బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్న ప్రయాణికులు**

**వేములవాడ, నవంబర్ 07, (ప్రజాజ్యోతి):** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం - అనుపురం గ్రామాల ప్రజలు బస్సుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. **వేములవాడ-కరీంనగర్ కు వెళ్ళే ప్రధాన రహదారి**కావడంతో రుద్రవరం, అనుపురం గ్రామాలకు చెందిన మహిళలు, విద్యార్థినిలు నిత్యం వేములవాడకు ఉద్యోగాలు,విద్యార్థులప్రయాణాలకోసం బయలుదేరుతుంటారనీ, అయితే ఇటీవల కాలంలో ఆర్టీసీ అధికారులు ఆ రూట్లో ఆర్డినరీ బస్సులను తగ్గించి, ఎక్స్ప్రెస్ బస్సుల సంఖ్యను పెంచడంతో సమస్యలు మరింత తీవ్రతరంగా మారాయని ఆందోళన చెందుతున్నారు. ఎక్స్ప్రెస్ బస్సులు పల్లె స్టేజీల వద్ద ఆగకపోవడంతో మహిళలు, విద్యార్థినిలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందనీ, దీంతో సమయానికి పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు కోసం ఎంతసేపు వేచి చూసినా ఆర్డినరీ బస్సులు రావడం లేదనీ, ఎక్స్ప్రెస్ బస్సులు స్టేజీ వద్ద ఆగడం లేదని ఆవేదన చెందుతున్నారు. రాత్రి డ్యూటీలు ముగించుకొని ఇంటికి



వెళ్లడానికి కూడా సరైన బస్సులు లేవనీ అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం రాత్రి సమయాల్లో ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఎక్కించి మా స్టేజీ వద్ద దించేందుకు అనుమతించాలని మహిళలు, విద్యార్థినిలు కోరుతున్నారు. ప్రయాణ ఇబ్బందులను పరిష్కరించేందుకు తక్షణమే ఆర్డినరీ బస్సుల సంఖ్యను పెంచాలని, రాత్రి సమయాల్లో కూడా సేవలు అందుబాటులో ఉంచాలని సంబంధిత ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.


# అక్రమంగా ఫ్లెక్సీ తొలగించినందుకు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

**బోయిన్ పల్లి నవంబర్ 7 (ప్రజాజ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బోయినపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దీపావళి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలుపుటకు కొదురుపాక గ్రామంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అట్టి బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీని తొలగించారు ఇట్టి విషయాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందిని అడగగా మేము తీసివేపలేదు అని తెలిపారు అందుకు గాను శుక్రవారం బోయినపల్లి మండల పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వెంటనే తొలగించిన వారని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు సబ్ ఇన్స్పెక్టర్ ఎంక్వైరీ చేసి తగు చర్యలు చేపడుతామని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ మాజీ సర్పంచ్




అక్కన్నపల్లి కర్ణాకర్ సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్ మాజీ డైరెక్టర్ కన్నం సాగర్ నల్ల సతీష్ జగన్ గౌడ్ మేకల మహేష్ దుస మధు

# మండలస్థాయి విజ్ఞాన పోటీలు 8,9,10 తరగతుల విద్యార్థులకు టి-సాట్,ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహణ



**బోయినిపల్లి నవంబర్ 07:( ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలం కొదురుపాక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విజ్ఞాన పోటీలు శుక్రవారం రోజు అన్ని ప్రభుత్వ పాఠశాల నుండి 8,9,10వ తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నెలుట్ల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యశాఖ ఆదేశానుసరం ఉన్నత పాఠశాల విద్యార్థులలో నైపుణ్యతను వెలికి తీయడం కోసం ఈ టాలెంట్ పోటీలు నిర్వహించమని తెలిపారు, పోటీలలో విజేతలుగా ఎలక్షన్ పోటీలో మొదటి విజేతగా హారిక 10వ తరగతి హైస్కూల్ విలాసాగర్, రెండవ విజేతగా శ్రీవర్ష 9వ తరగతి హైస్కూల్ కొదురుపాక, మూడవ విజేతగా రోహిణి 10వ తరగతి హైస్కూల్ నర్సింగాపూర్ మరియు క్విజ్ వ్యక్తిగత పోటీలో మొదటి విజేతగా డి రోహిణి 10వ తరగతి హైస్కూల్ నర్సింగాపూర్, రెండవ విజేతగా కె అక్షిత 10వ తరగతి హైస్కూల్ మల్లాపూర్,మరియు గ్రూప్ క్విజ్ పోటీలో కొదురుపాక హైస్కూల్ విద్యార్థులు మొదటి విజేతలుగా, మల్లాపూర్ హైస్కూల్ విద్యార్థులు రెండవ విజేతలుగా, మరియు వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు, మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, బి.ఉషారాణి,రాములు మరియు సీనియర్ టీచర్స్ దుర్గరెడ్డి,నర్సయ్య,మోహనకృష్ణ,ప్రభాకర్,తదితరులుపాల్గొన్నారు.

# సామూహిక వందేమాతరం గీతాలాపన

**-పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-07:-** సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డీ.వేణు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్ జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మద్దతుదరతో వరిధాన్య కొనుగోలు

**- ఆదివారంపేటలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**రామగిరి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఆదివారపేట గ్రామంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలం పాక్స్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కాంగ్రెస్ నాయకులు మైదం వరప్రసాద్ తో కలిసి శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి వరి ధాన్య గింజను కనీస మద్దతు ధర (ఏంఎస్పీ)కు కొనుగోలు చేయాలని, ధాన్యం బరువు కొలత, తేమ శాతం తనిఖీ, సంచుల సరఫరా వంటి సదుపాయాలు కేంద్రంలో అందుబాటులో ఉంటాయని నాయకులు తెలిపారు. రైతులు పంటను సరిగా ఎండబెట్టి తీసుకురావాలని, చెల్లింపులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయబడతాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలను కాపాడుతూ, సకాలంలో ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తారం పాక్స్ వైస్ చైర్మన్ ఏలువాక కొమురయ్య, ఇల్లందుల సంజీవ్, గ్రామ రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా రాజా

**జమ్మికుంట, నవంబర్07 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా రాజా శుక్రవారం పాలకమండలి సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో జమ్మికుంట లో పనిచేసిన మల్లేశం వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కి బదిలీ పై వెళ్లారు. నూతన కార్యదర్శి రాజా ని చైర్పర్సన్ పుల్లూరి స్వప్న, వైస్-చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కమిటి సభ్యులు గడ్డం దీక్షిత్ గౌడ్, కె. శ్రీపతిరెడ్డి, సూర్య, కార్యాలయ సిబ్బంది, అవుట్సోర్సింగ్ సిబ్బంది శాలువ తో సత్కరించారు.



# ఎఎల్‌పి టీబీజీకేఎస్ నూతన పిట్ కమిటీ నియామకం



**రామగిరి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సూచనల మేరకు ఏఎల్‌పి మైన్‌లో నూతన పిట్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య నూతన కమిటీ సభ్యులను ఏఎల్పీ గని మేనేజర్ పెంచలయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ మధులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం, ఉత్పాదకత లక్ష్యాల సాధన దిశగా టీబీజీకేఎస్ బాధ్యతగా వ్యవహరిస్తుందని తెలిపారు. కార్మికుల సంక్షేమంతో పాటు, సింగరేణి అభివృద్ధికి పరస్పర సహకారం కొనసాగుతుందని మేనేజర్ పెంచలయ్య పేర్కొన్నారు. **నూతన పిట్ కమిటీ : పిట్ సెక్రటరీ :** వివి గౌడ్ :అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు : పూసాల శేఖర్, గొర్రె క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్‌షిఫ్ట్ ఇన్‌చార్జులు : జి.సతీష్, మేకల చిన్నయ్య, స్వరాజ్యం, సత్యనారాయణ, సుమంత్ లు తదితర విభాగ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ రెడ్డి, కేశవరావు, బోయిన్పల్లి శ్రీకాంత్ రావు, దాసరి మల్లేష్, సుద్దాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో వావిలాలవర్షాలు ఉన్నప్పుడు చావు రావద్దు దేవుడా

### -కడసారి చూసే అవకాశం కల్పించండి-అధికారులను వేడుకుంటున్న గ్రామస్తులు



**జమ్మికుంట, నవంబర్07 ( ప్రజాజ్యోతి ):** వర్షాలు కురినప్పుడు చావు రావద్దు దేవుడా అంటూ మొక్కుకునే పరిస్థితి ఉందని జమ్మికుంట మండలం వావిలాల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుర్మా సంపత్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా గురువారం అంత్యక్రియలకు వెళ్లే మార్గంలో చెరువు మత్తడి పారుతుండటంతో మృతదేహాన్ని మోసేవారితో పాటు బంధు మిత్రులు ఎక్కడ కొట్టుకుపోతామేమో భయం తో బిక్కుబిక్కుమంటూ మత్తడి దాటి దహన సంస్కరణలు చేశారు. ఎన్నికల వేళ నాయకులు అన్ని పార్టీలు హామీలు ఇచ్చి మరిచిపోతున్నారని మండిపడ్డారు. **అభివృద్ధికి ఆమడ దూరంలో వావిలాల :**జమ్మికుంట ఉమ్మడి మండలంలోని అతిపెద్ద గ్రామం వావిలాల కాగా, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వావిలాలను మండలం చేస్తానని వివిధ పార్టీల నాయకులు దొంగ హామీలను ఇస్తూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచుతున్నారని వావిలాల యువకుడు కొండ అర్జున్ పేర్కొన్నారు. ఎవరైనా మరణించినట్లయితే అంత్యక్రియలు చేయడానికి కనీస సౌకర్యాలు లేని గ్రామంగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన స్మశాన వాటిక చెరువు మత్తడి కింద ఉన్న ఖాళీ ప్రదేశంలో నిర్మించగా ఎవరైనా మరణించినట్లయితే చెరువు మత్తడి దాటుకుంటూ వెళ్లాల్సి వస్తుందని అన్నారు. మత్తడి సుమారు 5 ఫీట్ల ఎత్తుతో రావడంతో మహిళలు దహన సంస్కరణలో పాల్గొనలేక వారి బంధుమిత్రులను కడసారి చూసే అవకాశం దక్కడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీ నాయకులు అధికారులు స్పందించి వెంటనే మత్తడి పై వంతెనను నిర్మించి వావిలాల గ్రామస్తుల బాధలను తీర్చాలని అధికారులను వేడుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను 100% గ్రౌండ్ చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### -పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్-07:** జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100% గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రగతి లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 800 పైగా ఇండ్లు మార్కింగ్ కాలేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో చర్చించాలని, నిర్మాణానికి ఆసక్తి లేని పక్షంలో ఇండ్లు మంజూరు చేసి 45 రోజులు దాటితే సదరు లబ్దిదారుని వద్ద రాతపూర్వకంగా ఆసక్తి లేదని స్వీకరించి ఇండ్లు రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ పూర్తి కావాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మించేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తులో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల సమయంలో లబ్దిదారులకు ఆసక్తి లేనిపక్షంలో మంజూరు చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు,డి.పి.ఓ. వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు లైవ్ సర్టిఫికెట్ క్యాంపు

### - నవంబర్ 10, 11 లలో

**రామగిరి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ఉద్యోగ విరమణ పొందినపెన్షనర్లు నవంబర్10,11తేదీల్లో స్థానిక సెక్యూరిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన లైవ్ సర్టిఫికేట్ (డీఎల్సీ) క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఏరియా అధికార ప్రతినిధి బి. సుదర్శనం ప్రకటించారు.

# ముస్తాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాసరచన పోటీలు

### విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక




**ముస్తాబాద్: నవంబర్ 7( ప్రజాజ్యోతి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో టిసాట్ ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన ఉపన్యాస క్విజ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించడం జరిగినది, తెలిపారు ఈ పోటీలలో ఉపన్యాస పోటీలో పి భవాని జెడ్పిహెచ్ఎస్ చికోడు ,వ్యాసరచన పోటీలో పి రచన జడ్పిహెచ్ఎస్ ముస్తాబాద్ ,క్విజ్ పోటీలో హర్షవర్ధని బంధనకల్ ప్రణవి, నామాపూర్ స్నేహిత ఆవును శృతిదీపిక ,ముస్తాబాద్ ఎం ప్రణవి నామాపూర్ విజయము సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక విజేతలుగా నిలిచారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈ పోటీల నిర్వహణకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం తరపున శ్రీ శనిగరం సుధాకర్ నిమ్మరాజిరెడ్డి బందెల రాజ్ కుమార్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీ వెంకట గోపాల చారి గణేష్ వేణుమాధవ్ బొప్ప సుధాకర్ ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన అధికారులకు ఘన సన్మానం

**రామగిరి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :**



ఎల్.పీ గని మేనేజర్‌గా పెంచలయ్య, సేఫ్టీ ఆఫీసర్‌గా కమలాకర్ పదోన్నతి పొందిన సందర్భంగా, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య శుక్రవారం వారిని కలిసిపుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల రక్షణలో రాజీ పడకుండా, యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ఐక్యంగా సాధిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, ఫిట్ సెక్రటరీ వివి గౌడ్, అసిస్టెంట్ సెక్రటరీలు పూసాల శేఖర్, క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్, సెంట్రల్ కమిటీ సభ్యులు శ్రీకాంతరావు, కేశవరావు, గట్టు శ్రీనివాస్, యశ్వంత్ తో పాటు డివిజన్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## మంథని పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ లో సీఐ రాజు హెచ్చరిక

**మంథని, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** మంథని సబ్ డివిజనల్ లో రౌడీ షీటర్లు శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని మంథని సీఐ రాజు హెచ్చరించారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ల సూచన మేరకు మంథని సర్కిల్ పరిధిలోని మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజు రౌడీ షీటర్లతో మాట్లాడుతు రౌడీషీటర్స్ ప్రవర్తన మార్చుకుని మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన తీవ్రమైన కఠిన చర్యలు ఉంటాయని, అలాంటి వారిపై పోలీస్ శాఖ ప్రత్యేక నిగా ఏర్పాటు చేసిందని, రౌడీ షీటర్ల పట్ల చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో తెలిసి తెలియక మీరు తప్పులు చేశారని, ఇప్పటికైనా మీ ప్రవర్తనలో మార్పు వస్తే పోలీస్ శాఖ మీకు సహకరిస్తుందని సూచించారు. మీరు మారకుండా మళ్లీ రౌడీ రౌడీ షీటర్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఇబ్బందులు చేస్తే మీపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సీఐ వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఐ రమేష్, సిబ్బంది ఉన్నారు.



# కాంగ్రెస్ ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

## -ఎమ్మెల్యే కొల్లంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్ నవంబర్7(ప్రజా జ్యోతి):**
ఈనెల 11వ తేదీన జరుగునున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజకవర్గ ఓటర్లకు పిలుపు నిచ్చారు. శుక్రవారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలోగల 61,62వ డివిజన్లలో ఆయన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మానకొండూర్ మండల నాయకులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతే కాకుండా మసీదుల వద్ద శుక్రవారం నమాజు కు వెళ్లి వచ్చిన ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రతులతోపాటు పార్టీ అభ్యర్థి తాలూకూ ఎన్నికల కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ కు ఓటేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభివద్దే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.అందుకే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, అందులో భాగంగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ కు మంత్రిపదవి కట్టబెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అనాదిగా ముస్లింల పక్షాన ఉంటున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ ఈ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, బి.మహేందర్, సహదేవ్, చిరంజీవి, కనకం కుమార్, రమేశ్, అంకూస్,తాళ్లపల్లి నరేష్ గౌడ్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, మీస సత్యనారాయణ, బోళ్ల మురళీధర్, గుజ్జ రవీందర్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎగోలపపు శ్రీనివాస్ గౌడ్, దుడ్డెల కుమారస్వామి, తాళ్ల కుమార్, సంగు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- టీబీ, డ్రగ్స్ రహిత కరీంనగర్‌గా తీర్చిదిద్దాలి**

**-మేధావులు విద్యావంతులు సమాజానికి జ్ఞానాన్ని పంచాలి - రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**





**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 7 (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. కరీంనగర్ ను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటన పర్యటనలో భాగంగా గవర్నర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన రెండవ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లా సమగ్ర స్వరూపంతో పాటు జిల్లా విశేషాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు.జిల్లాలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, జిల్లాలో నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య , జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టిబి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ , గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం మహాలక్ష్మి పథకం అమలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరించారు. జిల్లాలో 777 అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం సభ నిర్వహిస్తూ మహిళలు పిల్లల పోషణ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మహిళా సమస్యల పరిష్కారానికి శుక్రవారం సభ ఒక వేదికగా నిలుస్తోందని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేందుకు అధికారులకు ప్రభుత్వ సిబ్బందికి సైన్ లాంగ్వేజి లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. దీంతో గవర్నర్ మంత్రముగ్ధులై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతినీ గవర్నర్ అభినందించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాద్యత తీసుకోవాలనీ, టిబి రాకుండా జాగ్రత్త పడాలనీ, టిబి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. కవులు, రచయితలు, ప్రజా ప్రతినిధులు అందరిని టీబీ నియంత్రణలో బాగస్వామ్యం చేయాలన్నారు. సబ్ కా వికాస్- సబ్ కా ప్రయాస్, టి బి నిర్మూలనలో అందరు కష్ట పడితేనే అందరు ఆరోగ్యంగా ఉంటారనీ, జిల్లాను రోల్ మాడల్ గా తీర్చిదిద్దాలని , అందరికి టిబి లక్షణాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దీంతో త్వరగా టిబిని నిర్మూలించవచ్చొన్నారు. టి బి ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరు బాద్యతగా వ్యవహరించాలన్నారు. టిబి నిర్మూలనలో జిల్లాను ఆదర్శంగా నిలపాలని తెలిపారు. జిల్లాలో కవులు, కళాకారులు , రచయితలు వివిధ రంగాలలోని ప్రముఖులను టీబి ముక్త్ భారత్ లో భాగస్వాములను చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి టీబిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కరీంనగర్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా అధికారులు ప్రజలు కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు. ఈ రెండు అంశాలపై తో పాటు, మహిళా సాధికారతకు కృషి కృషి చేయాలన్నారు.జిల్లాలో ఉన్న మేధావులు విద్యావంతులు ఇంటికి పరిమితం కాకుండా జ్ఞానాన్ని సమాజానికి పంచాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. ప్రపంచంలోనే అత్యధికంగా మనదేశంలోనే యువత ఉందని రాబోయే రోజుల్లో భవిష్యత్తు భావితరానిదేనని స్పష్టం చేశారు. దీంతోపాటు సమాజంలో నాటుకున్న సామాజిక రుగ్మతలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. ఇందులో ప్రధానంగా వరకట్న సమస్యలు, బాల కార్మిక వ్యవస్థ, శ్రమ దోపిడిని పూర్తిగా నిరోధించాలన్నారు. సామాజిక రుగ్మతలు రూపుమాపితినే భారత్ కు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. దృఢమైన భారత్ ను నిర్మించడానికి అందరూ కలిసికట్టుగా నడుంబించాలని పిలుపునిచ్చారు.సమాజ అభివృద్ధికి అందరు పాటుపడాలని కేవలం అధికారుల తోనే కాకుండా ప్రజలందరి సమిష్టి కృషితో సమాజం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. కరీంనగర్లో కవులు, కళాకారులకు విద్యావేత్తలకు కొదవ లేదన్నారు. వారి సేవలను జిల్లా అధికారులు ఉపయోగించుకోవాలన్నారు. సమాజంలో సమస్యల పరిష్కారానికి సమర శంఖం పూరించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐ. టి లే కాకుండా మనవీయా కోణంతో పని చేయాలి అని అన్నారు. వందేమాతరం గీతం జాతిని ఉగ్రూతలు ఊగించిందని తెలిపారు. నేటితో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తవడం దేశం గర్వించదగ్గ విషయం అన్నారు. బకిం చంద్ర చటోపాధ్యాయ రాసిన ఈ వందేమాతరం గీతం ప్రజలకు ఎప్పుడు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తాను విస్తృతంగా పర్యటిస్తున్నానని తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన రాష్ట్రంగా వెలుగొందుతుందని తెలిపారు. తెలంగాణ ఘనమైన వారసత్వ సంపదతో సంస్కృతికి సంప్రదాయాలతో వెలసిల్లుతున్నదని పేర్కొన్నారు. భారత్ ను అజయ శక్తిగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ప్రముఖ వ్యక్తులు పరిచయం చేసుకున్నారు. ప్రముఖులు వారు చేస్తున్న సామాజిక సేవలు వివిధ కార్యక్రమాలను గవర్నర్ కు వివరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణలో కరీంనగర్ జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని ఆ గుర్తింపును జిల్లా కలెక్టర్ యంత్రాంగం మరింత ముందుకు తీసుకుపోవడం అభినందనీయమని గవర్నర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## రాజన్న క్షేత్రంలో సామూహిక కార్తీక దీపోత్సవ శోభ

**- భక్తి శ్రద్ధలతో దీపారాధన- అలరించిన భక్తి గీతాలు, భజనలు**



**వేములవాడ, నవంబర్ 07, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం 16వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భీమేశ్వర స్వామి ఆలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీకాంత్ చారి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావ్ గట్టు గౌతమ్, కంఠం చైతన్య, ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

## వందేమాతర. గీతం ఆలాపన




**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. ఏడు. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ .మండల కేంద్రంలో. బిజెపి .మండల. అధ్యక్షుడు. చిలువేరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో. బి.జె.పి. పార్టీ .పిలుపులో .భాగంగా. వందేమాతరం గీతం. 150. సంవత్సరాలు. ఆవిర్భావం. సందర్భంగా. గీతాలపన. చేశారు. ఈ కార్యక్రమంలో. బి.జె.పి .నాయకులు. ప్రజలు. అధిక .సంఖ్యలో .పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో వందేమాతర గేయం

**ముస్తాబాద్ నవంబర్ 7(ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలో పోతుగల్ ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రభుత్వ వైద్యధికారి డాక్టర్ గీతాంజలి డాక్టర్ ఆఫీజా సూపర్వైజర్లు ఆధ్వర్యంలో వందేమాతర గేయం పాల్గొన్నారు , గేయం వందేమాతరం రచయిత శ్రీ బంకించంద్ర చటర్జీ రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆవరణలో వందేమాతర గేయాన్ని ఆలపించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతాంజలి, డాక్టర్ అఫ్ఫిజ వైద్య బృందం ఏఎన్ఎం లు ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.




# పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-నవంబర్ 10 వరకు శిథిలావస్థలో ఉన్న భవనాల వివరాలు అందించాలి**

**-ప్రతిరోజు గంట నుంచి రెండు గంటల సమయం విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపు పై దృష్టి**

**-పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యం ఉండేలా చూడాలి**

**-5% పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ఫుడ్ ఇన్స్ పెక్టర్ లచే ఆకస్మిక తనిఖీ**

**-విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-07:** ప్రతి మండలంలోని మండల విద్యాశాఖ అధికారి తన పరిధిలోని పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యాశాఖ సంబంధించి జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకపోవడం వల్ల పెద్దపల్లి జిల్లా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా పాఠశాలలను ఫీల్డ్ విజిట్ చేస్తూ సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి, ధర్మారం, పాలకుర్తి మండలాల ఎం.ఈ.ఓ లు మినహాయించి ఎవరు వారి మండల పరిధిలో 100% పాఠశాల తనిఖీలు చేపట్టలేదని కలెక్టర్ తెలిపారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న పాఠశాలలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ మెరుగైన విద్యాబోధన అందాల చూడాలని అన్నారు. పాఠశాలల తనిఖీ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల పరిధిలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల వివరాలు నవంబర్ 10 వరకు అందించాలని , ప్రభుత్వ పాఠశాలలో పాత సామాగ్రి, బీరువాలు, కుర్చీలు ,ఫ్యాన్లు విరిగిపోయిన బెంచీలు, స్క్రాప్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలల సమీపంలో పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఎక్కడైనా ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి తో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని అన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్, ఇంటెర్నెట్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని దీనికి పాఠశాల సిబ్బంది సహకారం అందించాలని అన్నారు. యూ.ఐ.డి.సి లో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి సంపూర్ణ సమాచారం ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం భోజనం సంబంధించి వంట చేసేవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించడంలో నాణ్యత పాటించాలని, 5 శాతం ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఇన్స్ పెక్టర్ ల ద్వారా ఆకస్మికంగా తనకి నిర్వహించి నాణ్యతను చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రతి నెల 10వ తారీఖు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ పక్కాగా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల 95%, స్టూడెంట్ 85% హాజరు తప్పకుండా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల సెలవులు ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా హెడ్ మాస్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్యకు హీరో సుమన్ చేతుల మీదుగా ఘన సన్మానం

**జాతీయస్థాయిలో కరాటే లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఐలయ్య.**

**ఐలయ్య ను అభినందించిన హీరో సుమన్**



**చిగురుమామిడి నవంబర్ 07(ప్రజా జ్యోతి):** ప్రముఖ కరాటే మాస్టర్ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బొల్లి ఐలయ్య విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో రాణిస్తున్న తరుణంలో ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా సన్మానం జరిగింది.కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ కు హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం చాలా సంతోషంగా ఉందని వారి అభిమానులు చెబుతున్నారు.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం ఇండోర్ స్టేడియంలో నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్ విజయవంతంగా జరగడంలో ఐలయ్య ముఖ్య పాత్ర పోషించారు.ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా సినీస్టార్ సుమన్ చీఫ్ గెస్ట్ గా కరీంనగర్ కు హాజరయ్యారు.ఎంతోమంది విద్యార్థులకు కరాటే నేర్పి వారిని జాతీయస్థాయిలో రాణించేలా ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని,ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం ఎంతో సంతోషంగా ఉందని వారి అభిమానులు,సన్నిహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ టోర్నమెంట్‌లోటోర్నమెంట్ఆర్గనైజర్లుగా శ్రీనివాస్,ప్రవీణ్,వసంత్ కుమార్, రాజిరెడ్డి,సురభి వేణుగోపాల్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలానికి చెందిన కరాటే మాస్టర్లు బండారుపల్లి రమేష్,దెంచనోజు భానుతేజ,నాయకపు రవితేజ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు

**- సిద్ధమవుతున్న 64 లక్షల చీరలు-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తిని పరిశీలించిన 32 జిల్లా సమాఖ్యల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు**

**- ఐడీఓసీలో సమావేశం**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ – 07( ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు(యూనిఫామ్స్) సిద్ధవుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల పంపిణీ చేసే ఇందిరా మహిళా శక్తి చీరల(యూనిఫామ్స్) ఉత్పత్తి ప్రక్రియ, ఇతర అంశాలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాగా, వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు చీరలు అందజేయడంతో ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్మికులు ఎంతో నైపుణ్యంతో చీరలు నేస్తారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు.మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే తమ కుటుంబంతోపాటు సమాజ అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మహిళా రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. **వస్త్ర ఉత్పత్తి పరిశీలన:**సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెంకట్రావునగర్ లోని మరమగ్గాల యూనిట్, గీతానగర్ లోని ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి మరమగ్గాల పై సిద్ధం అవుతున్న చీరలను ఇంచార్జి కలెక్టర్, ఆయా జిల్లాల మహిళా సంఘాల బాధ్యులు నేరుగా పరిశీలించారు. దారం నుంచి చీరల తయారయ్యే విధానాన్ని చూసి, దాని వివరాలను కార్మికులు, యజమానులను మహిళలు అడిగి తెలుసుకున్నారు. తాము వివిధ రకాల చీరలు కొనుగోలు చేసి వినియోగిస్తామని, మొదటి సారి వాటి తయారీ ప్రక్రియ, ఇతర దశలు, ప్యాకింగ్, గోడౌన్ ను నేరుగా చూసే అవకాశం వచ్చిందని తెలిపారు. కార్మికుల నైపుణ్యం, తయారీ విధానంపై అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. ఎంతో నాణ్యతతో ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ ను కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధులు



**కరీంనగర్ కలెక్టరేట్, నవంబర్ 7( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లాకు పర్యటనలో భాగంగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ను కరీంనగర్ ఇండియన్ రెడ్ క్రాస్ సమితి ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సమితి చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు, సామాజిక సేవలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన వివరాలను గవర్నర్ కు వివరించారు.రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు సమాజానికి అత్యంత అవసరమై, మానవతా విలువలను నిలబెట్టే విధంగా ఉన్నాయని గవర్నర్ గారు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఇలాంటి సేవలను మరింత విస్తరించి ప్రజల మధ్యకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా గవర్నర్ స్మారకంగా ప్రత్యేక ఫోటో ఆల్బమ్‌ను ఇండియన్ రెడ్ క్రాస్ సమితి చైర్మన్ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, కార్యదర్శి చిదుర సురేష్ విద్యాసాగర్, సభ్యులు ఎలగందుల మునీందర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సమితి ఇతర సభ్యులు కూడా పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవం



**కరీంనగర్ క్రైం, నవంబర్ 07,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌లో వందేమాతరం 150వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొని వందేమాతర గేయాన్ని ఇతర అధికారులు,సిబ్బందితో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతీయ గేయం అయిన "వందేమాతరం" గీతాన్ని మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించి నేటితో (నవంబర్ 7, 2025 నాటికి) 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామన్నారు,వందేమాతర గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిందని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే గొప్ప శక్తి ఈ గీతంలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గేయాన్ని ఆలపించారు.

# జమ్మికుంట లో ప్రమాదాల నివారణకు వినూత్న కార్యక్రమం

**నూతన ఆలోచనకు శ్రీకారం చుట్టిన కమిషనర్ ఆయాజ్**




**జమ్మికుంట, నవంబర్07 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ నూతన ఆలోచనతో వినూత్న కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు.. కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులకు రోడ్డు డివైడర్ యూ టర్న్ వద్ద ప్రమాదాలు నివారించేందుకు మున్సిపల్ వాహనాలకు తీసివేసిన టైర్లకి కలర్ వేసి, రేడియం అంటించి హుజురాబాద్ ప్రధాన రహదారి డివైడర్లకు యూటర్న్ వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో జరిగిన ప్రమాదాలు దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**కోనరావుపేట:నవంబర్.07(ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధి లోని ఎర్రగడ్డ షేక్ పేట లో కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా ఏఎంసి వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ నాయకులు కచ్చకాయల బాలరాజు మౌనిక సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట వాసికి గవర్నర్ కలిసే అరుదైన గౌరవం

**-గవర్నర్ కి ఎంబ్రాయిడరీ పోటో జ్ఞాపిక అందజేత**



**జమ్మికుంట, నవంబర్07 ( ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జీ ని కలిసే అరుదైన అవకాశం జమ్మికుంట పట్టణం కి చెందిన అబేదా భాను కి లభించింది. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ 2వ స్నాతకోత్సవాల వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ ని జమ్మికుంట పల్లవి స్వశక్తి సంఘ సభ్యురాలు అభేద భాను తను స్వయంగా ఎంబ్రాయిడరీ మెషిన్ పై వేసిన గవర్నర్ పోటో జ్ఞాపిక ను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా వారికి అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానజీ, సి.పి గౌస్ ఆలం, వివిధ అధికారులు మెప్మ టీమ్ ప్రతినిధులు శ్రీవాణి,మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివానిపల్లి లో కొండచిలువ కలకలం



**ఇల్లందకుంట,నవంబర్07( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి లో శుక్రవారం రాత్రి కొండచిలువ ప్రత్యక్షమై కలకలం సృష్టించింది. గ్రామంలో రోడ్డు పైకి రావడంతో భయభ్రాంతులకు గురైన గ్రామ ప్రజలు పరుగులు తీశారు. వరి పొలాలు కొస్తున్న క్రమంలో సుమారు 8 అడుగుల కొండచిలువ ఇండ్ల మధ్య లోకి వచ్చింది. ద్విచక్ర వాహనదారుడు గమనించక కొండచిలువ పై నుండి వెళ్లగా పాము అక్కడికక్కడే మృతి చెందిందని స్థానికులు తెలిపారు.

# కొనరావుపేట పోలీస్ స్టేషన్లో వందేమాతరం గీతాలాపన




**కోనరావుపేట: నవంబర్.07(ప్రజా జ్యోతి):**
దేశ స్వాతంత్ర పోరాటానికి ప్రేరణగా నిలిచి, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించిన వందేమాతరం గీతానికి 2025 వ సంవత్సరంతో 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ స్టేషన్ సిబ్బంది వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ?జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ 1875 వ సంవత్సరంలో రచించిన జాతీయ గీతం వందేమాతరం స్వాతంత్ర ఉద్యమ కాలంలో లక్షలాది మంది పోరాట స్ఫూర్తిని రగిల్చింది. ఈ ఘనమైన సందర్భాన్ని పురస్కరించుకుని, కోనరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది దేశభక్తిని చాటుతూ ఈ గీతాన్ని భక్తి శ్రద్ధలతో ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొడిమ్యాల,నవంబర్ 07,(ప్రజాజ్యోతి):**
మండలం కొడిమ్యాల సబ్ స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కొడిమ్యాల విద్యుత్ శాఖ ఏఈ రఘునాథ్ శుక్రవారంఒకప్రకటనలోతెలిపారు. ఈమేరకుకొడిమ్యాల,రామకిష్టాపూర్,కొండాపూర్,చింతల్లపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

# నేడుజగిత్యాలజిల్లా రూరల్ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

**జగిత్యాల రూరల్,నవంబర్07,ప్రజాజ్యోతిః**
జగిత్యాల మండలం ఫోరండ్ల పొలాస షబ్ స్టేషన్లో మరమ్మతులు కారణంగా 2025 నవంబర్08 శనివారం రోజున మధ్యాహ్నం 3.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ క్రింది గ్రామాలలో పోరండ్ల, బాలపెల్లి,కన్నపూర్, కండ్లపెల్లి, హన్మజిపెట్, పొలాసా,గుల్లపేట, అనంతారం రోడ్డు, అగ్రికల్చర్ కాలేజ్, ఎక్స్ప్రెస్ ఫీడర్ ,హైదర్ పల్లి గ్రామాల్లో కరెంట్ సరఫరా నిలిపి వేయబడును అని పొలాస ఎ ఈ బి.సుందర్ తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు మాతో సహకరించగలరు అని కోరారు.

# "వందేమాతరం" గీతం 150 ఏళ్ల స్ఫూర్తి వేములవాడ పట్టణ పోలీసుల ప్రత్యేక కార్యక్రమం

### వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ నేతృత్వం సమిష్టిగా "వందే మాతరం" గీతాలాపన



**వేములవాడ, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):**
దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి చైతన్య స్ఫూర్తినిచ్చిన "వందేమాతరం" గేయానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో దేశభక్తి వాతావరణం నెలకొంది. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది, సమిష్టిగా "వందేమాతరం" గీతాన్ని ఆలపిస్తూ దేశమాతకు గౌరవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ "వందేమాతరం గీతం ప్రతి భారతీయుని మనసును కదిలించే అజరామర గీతం. బంకించంద్ర చటర్జీ రచించిన ఈ గేయం స్వాతంత్ర్య సమరయోధులలో అగ్ని జ్వాలలు రగిలించింది. మన దేశ పట్ల ప్రతి పౌరుడు అదే భక్తి, అదే గౌరవంతో ఉండాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, పాల్గొని దేశభక్తి నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. "జై హింద్", "వందేమాతరం" నినాదాలతో ఆవరణం ప్రతిధ్వనించింది.

# విషాహారం తిని గొర్రెలు మృతి

### చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం ఇప్పి ఇస్తానని మంత్రి అడ్లూరి హామీ



**ధర్మారం నవంబర్ 7(ప్రజా జ్యోతి న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పెరికపల్లి గ్రామంలో విషాహారం తిని 25 గొర్రెలు మృతి మృతి చెందాయి. నిన్న రాత్రి 4 గొర్రెలు, శుక్రవారం 21గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల కాపరులు తెలిపారు. ఈర్ల మల్లయ్య8,మోట్టే తిరుపతి6,అచ్చే రాజయ్య 6, అచ్చే చంద్రయ్య 5 గొర్రెలు మృతి చెందాయని తెలిపారు. గొర్రెలు మృతి చెందిన విషయాన్ని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, వికలాంగుల శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సమాచారం అందించగా వెంటనే స్పందించి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. కలెక్టర్ పెద్దపల్లి జిల్లా పశు వైద్యాధికారి విజయ్ భాస్కర్ ను పంపించారు. విజయ భాస్కర్ ఆధ్వర్యంలో మృతి చెందిన గొర్రెలను పోస్టుమార్టం చేశారు. దాదాపు 200 గొర్రెలు అస్వస్థకు గురికావడంతో మండల పశు వైద్యాధికారి అజయ్ కుమార్ చికిత్స అందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతి చెందిన గొర్రెలనుపరిశీలించి,గొర్రెల కాపరులను పరామర్శించారు. మృతి చెందిన గొర్రెలకు ప్రభుత్వం తరపున గొర్రెల కాపరులకు నష్టపరిహారం అందజేస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.

# జిల్లా కలెక్టరేట్ లో సామూహిక వందేమాతరం గీతాలాపన

### -పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత-అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు బి రాజ గౌడ్




**జగిత్యాల టౌన్, నవంబర్ 07,ప్రజాజ్యోతిః**
సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల బి రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి హకీమ్ జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎబిజెఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాదస్తు రాజేష్

**మెట్ పల్లి,నవంబర్ 7, ప్రజా జ్యోతి:** అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం రో తెలంగాణ రాష్ట్ర అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ (ఎబిజెఎఫ్) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహ్మద్ అబ్దుల్ ముస్సావీర్ ఆదేశాల మేరకు (ఎబిజెఎఫ్) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా మాదస్తు రాజేష్ ను నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా




అధ్యక్షుడు ఇంద్రాల హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎబిజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిబడిన మాదస్తు రాజేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర కార్యవర్గాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, జగిత్యాల జిల్లాలో అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాదస్తు రాజేష్ పేర్కొన్నారు.

## కోరుట్ల శ్రీ సరస్వతి శిశు మందిర్ లో వందేమాతరం గీతాలాపన








**కోరుట్ల నవంబర్ 07 ప్రజాజ్యోతి:** వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విద్యాశాఖ సూచనలు పాటిస్తూ కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు గోపు వెంకటేష్ మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర పోరాటంలో బంకిం చంద్రఛటర్జీ ప్రజలలో దేశభక్తిని, స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను ఉత్తేజ పరచడానికి వందేమాతరం గేయాన్ని రచించి, ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారని తెలిపారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ అందరూ మన భరతమాతకు మనస్ఫూర్తిగా వందనం చేయాలని, అందరూ ఐక్యంగా ఉంటూ దేశాన్ని ప్రగతి పథంలో నడపడానికి కార్యోన్ముకులు కావాలని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రబంధకారిని, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన కోరుట్ల మండల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్**





**కోరుట్ల నవంబర్ 07 ప్రజాజ్యోతి:** ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగిన కోరుట్ల మండల రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఇటీవల అకాల వర్షంతో (తుఫాన్) నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కోరుట్ల మండలంలోని ఐలాపూర్, చిన్న మెట్పల్లి, ఎకిన్ పూర్, ధర్మారం గ్రామాలలో శుక్రవారం మానుక ప్రవీణ్ కుమార్ రైతులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకొని ఎకరానికి నష్టపోయిన రైతులకు 50,000 చెల్లించాలని, చెడిపోయిన మక్కలు, వరిని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతు లేనిదే రాజ్యం లేదు అన్న నినాదం ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్ లు వెంటనే స్పందించి కోరుట్ల నియోజకవర్గంలోని నష్టపోయిన రైతులందరినీ ఆదుకొని అన్ని విధాలుగా సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహాదేవ్, శ్రీనివాస్, బాలే మారుతి, విజయ్ కుమార్, యువత నాయకులు సిద్దు, విష్ణు, ఫిరోజ్ అలాగే రైతులు ఏలేటి అన్వేష్ ఏలేటి నారాయణ వెల్మ సతీష్, ఆర్మూరు గంగారెడ్డి నరేష్, స్పర్శ బాదం లక్ష్మణ్, వెల్మ సంతోష్, గడ్డం రాజారెడ్డి, రెబ్బాష్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన



**కోరుట్ల నవంబర్ 07 ప్రజాజ్యోతి:** వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్ ఆద్వర్యంలో శుక్రవారం కార్యాలయ సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపన



**కథలాపూర్, నవంబర్ 7(ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గేయంతో ప్రజల్లో జాతీయ స్ఫూర్తినీ రగిలించి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వందేమాతరం గీతాపాలన చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నవంబర్ 7 నాటికి 150 ఏళ్లు పూర్తి అయినట్లు ఎంపిడిఓ శంకర్ తెలిపారు. కథలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వందే మాతరం గీతాలాపన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పూండ్ర నారాయణ రెడ్డి, అంగన్వాడులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మురళి, మౌనిక, కిషోర్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏం.ఏ తెలుగులో బంగారు పతకం అందుకున్న విద్యార్థిని




**మల్లాపూర్ నవంబర్ 07, ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన వాసం మాధురి, ఎంఏ తెలుగు లో యూనివర్సిటీ బంగారు పథకాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా వాసం మాధురి మాట్లాడుతూ బంగారు పథకం అందడం చాలా ఆనందంగా ఉందని, ఈ స్థాయిలో ఉండటానికి కారణం తన భర్త పోతు వినోద్ కుమార్ అని తెలిపారు. బంగారు పథకం రావడంతో తోటి విద్యార్థులు, బంధువులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## సేవా దాతృత్వానికి మరో నిదర్శనం

**- వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**నిరుపేద చిన్నారులకు గౌన్లు పంపిణీ**



**వేములవాడ,నవంబర్07 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని బేడ బుడగ జంగాల కాలనీలో శుక్రవారం హృదయాన్ని హత్తుకునే సేవా కార్యక్రమం జరిగింది. ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాల చిన్నారులకు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి స్వయంగా గౌన్లను పంపిణీ చేశారు. నూతన దుస్తులు అందుకున్న చిన్నారుల ముఖాల్లో వెల్లి విరిసిన ఆనందం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ "సమాజంలో ప్రతి ఒక్కరికీ సంతోషాన్ని పంచే సామాజిక బాధ్యత ఉంది. పేద చిన్నారుల కోసం చేసే చిన్న సహాయం కూడా వారికి పెద్ద ఆనందం ఇస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్,పోలీస్ సిబ్బంది, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు. గౌన్లు అందుకున్న చిన్నారులు,వారి తల్లిదండ్రులు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి దాతృత్వాన్ని ప్రశంసిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.